ప్రజాశక్తి

శనివారం 22 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు





ప్రకాశం | బాపట్ల



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

నిమిషం ఆలస్యమైనా

నో ఎంట్రీ..

- పారదర్శకంగా గ్రూప్-2 మెయిన్స్ నిర్వహణ
- ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణకు చర్యలు
- పరీక్షలపై ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో గ్రూప్-2 మెయిన్స్ పారదర్శకంగా నిర్వహిస్తామని, నిర్ణీత సమయం కంటే నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్, టెన్త్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఫీజులు, హాల్ టికెట్ల పరంగా యాజమాన్యాలు ఎక్కడైనా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకష్ణతో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

ఎపిపిఎస్‌సి నిర్వహించే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు జిల్లాలోని 7 కేంద్రాలలో ఈ నెల 23న జరుగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగే ఈ పరీక్షలలో 4,544 మంది అభ్యర్థులు హాజరు కాబోతున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారన్నారు. ఒంగోలు, నగర శివారులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల, శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల, శ్రీహర్షిణి డిగ్రీ, పీజీ కళాశాల, రైజ్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్‌లో 2 కేంద్రాలు, ▶ 6లో

20 రాష్ట్రాలు..213 ఎఫ్ఐఆర్‌లు..

- రూ.4 కోట్ల మేర మోసాలు
- ముగ్గురు పాన్ ఇండియా సైబర్ నేరగాళ్లు అరెస్టు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ తుషార్‌డూడి



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'20 రాష్ట్రాలు..4 కేంద్ర పాలిత ప్రాంతాలు..213 ఎఫ్ఐఆర్‌లు.. రూ.4 కోట్ల మేర మోసాలు..' ఇదీ బాపట్ల జిల్లా పోలీసులకు పట్టుకున్న సైబర్ నేరగాళ్ల చరిత్ర. చీరాలలో జరిగిన ఓ సైబర్ నేరం విచారణకు వెళ్లిన బాపట్ల జిల్లా పోలీసులకు నేరగాళ్లు దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడ్డారని తెలిసింది. ముగ్గురు నేరస్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఇప్పటివరకు రూ.1,90,000 నగదు, 3 సెల్ ఫోన్లను 15 సిమ్ కార్డులను, 2 ఏటిఎమ్ కార్డులు, 4 బ్యాంక్ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు.

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కేసు వివరాలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి వెల్లడించారు. రాష్ట్రంలోని నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ఆచారి రంజిత్ సింగ్, ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం, అల్లినగరం గ్రామానికి చెందిన ఆవులమంద వెంకట నారాయణ, వెస్ట్ ఢిల్లీకి చెందిన జతిన్ ఏ సాహిల్ ముఠాగా ఏర్పడి.. సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. 2024 డిసెంబర్ 19న చీరాల, ఆనందపేటకు చెందిన వ్యక్తికి సైబర్ మోసగాళ్లు కాల్ చేశారు. ఫోన్ చేసిన వ్యక్తి తనకు తాను ఆరోగ్య శాఖ ప్రతినిధిగా చెప్పారు. పాలిచ్చే తల్లుల కోసం ముఖ్యమంత్రి జనని సురక్ష పథకం కింద రూ.70 లక్షలు కేటాయించారని నమ్మించాడు. ఆనందపేటకు చెందిన వ్యక్తి పరిధిలోని వ్యక్తుల ఫోన్ నంబర్లను తీసుకొని సదరు వ్యక్తులను సంప్రదించి మాయమాటలతో ప్రలోభపెట్టి ఫోన్‌పే ద్వారా ముందు కొంత డబ్బు బదిలీ చేయమని వారిని ఒప్పించాడు. మొత్తం ముగ్గురి నుండి రూ.1,64,724 నగదును బదిలీ చేయించుకున్నారు. తర్వాత తాము మోసపోయిన విషయం గుర్తించిన బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వరుసగా జరుగుతున్న సైబర్ నేరాలను దష్టిలో ఉంచుకొని చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసును సవాలుగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసు చేదనకు బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ షేక్‌నాయబ్ రసూల్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బందం ఇచ్చిన సమాచారం మేరకు ▶ 3లో

భూముల రీసర్వే వేగవంతం

3లో ▲



ధర్నా చేస్తున్న నాయకులు

కగార్ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపేయాలి

వామపక్షాలు, దళిత, ప్రజాసంఘాల ధర్నా

5లో ▲

శనగల ధర పతనం



- విదేశాల నుంచి దిగుమతుల ప్రభావం
- సాగు జాప్యం.. దిగుబడి తగ్గుదలతోనూ నష్టం
- క్వింటాకు తెల్ల శనగల ధర రూ.4 వేలు తగ్గుదల

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మరో పది రోజుల్లో శనగ కోతలకు రానుంది. వారం రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. నెల రోజుల క్రితం వున్న ధరలో ఇప్పటికే 30 శాతం ధర తగ్గింది. పంట చేతికి వచ్చేసరికి ఇంకెంత తగ్గుతుందోనన్న ఆందోళలో రైతులున్నారు. కేంద్రం వాణిజ్య పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. విదేశాల నుంచి పప్పుధాన్యాలు దిగుమతి చేసుకోవడమే ఇందుకు కారణం. దిగుమతుల ప్రభావం ఇక్కడ పండించే రైతులపై తీవ్రంగా ఉంది. ధరలు పడిపోతున్నాయి. స్థానిక అవసరాలకు మించి పంట అందుబాటులో ఉంటుంది. బర్మా, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి విచ్చలవిడిగా దిగుమతి అవుతున్నాయి. 2026 వరకూ పప్పుధాన్యాల దిగుమతులకు అవకాశం కల్పించారు. ఇదే రైతులకు నష్టం చేకూర్చుతోంది. ఒక వైపు కేంద్రం విధానాలపై రైతులు పోరాడుతున్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోగా దిగుమతులను ప్రోత్సహిస్తున్నారు. వాటి వల్ల విదేశాల్లో రైతులకు మేలు జరుగుతోంది. ఇక్కడ రైతులు నష్టపోతున్నారు. కేంద్రం విధానాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇక్కడ పంటలను కాపాడుకునేందుకు కేంద్రంపై ఎటువంటి ఒత్తిళ్లు చేయడం లేదు. మార్కెట్‌లోకి వచ్చిన మిర్చి ధరలు పతనమయ్యాయి. వాటిపై రాజకీయ వివాదం సాగుతోంది. పాలక, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇప్పుడు తాజాగా పప్పు ధాన్యాల ధరల సమస్య తెరపైకి రానుంది.నెల రోజుల క్రితం తెల్ల శనగలు క్వింటా రూ.10 వేలు ఉండగా ఇపుడు రూ.6,200కు పడిపోయింది. దాదాపుగా క్వింటాకు రూ.4 వేలు తగ్గింది. ఎర్ర శనగల ధర రూ.7 వేల నుంచి రూ.5 వేలకు పడిపోయింది. దీని ధర కూడా క్వింటాకు రూ.2 వేలు తగ్గింది. ఈ రకంగా ధరలు పతనమవడానికి కారణం మార్కెట్‌లోకి విదేశాల నుంచి వచ్చే పప్పుధాన్యాలే.. శనగలతో పాటు మినుములు, కందులు, పెసలు అన్ని రకాలూ దిగుమతి అవుతున్నాయి. ఇక జిల్లాలో వాతావరణం సరిగా లేనందున ఈ ఏడాది పంట కూడా సగానికి సగం తగ్గిపోయింది. సాధారణ విస్తీర్ణంలో 40 శాతమే సాగయింది. శనగ ప్రత్యామ్నాయ పంటగా సాగు చేస్తున్నారు. జిల్లాలో రబీలో 40,177 హెక్టార్లలో ▶ 3లో



జవాన్ వెంకట్ మృతదేహానికి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

సైనిక లాంఛనాలతో..

ఆర్మీ జవాన్ వెంకట్ అంత్యక్రియలు

గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు

5లో ▲

'మధ్యాహ్న భోజనం' ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-శింగరాయకొండ: శింగరాయకొండలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఒంగోలు ఉప విద్యాధికారి ఏ.చంద్రమౌళీశ్వర్ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా తరగతుల నిర్వహణను పరిశీలించారు. తరగతులలో విద్యార్థినులచే చదివించి సంతప్తిని వ్యక్తం చేశారు. ఆ తర్వాత పదో తరగతి విద్యార్థినులతో సంభాషిస్తూ పలు సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. ప్రతి విద్యార్థి మధ్యాహ్న భోజనాన్ని వినియోగిం చుకోవాలని అన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని జె మాధవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న
జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్

నూరు శాతం ఉత్తీర్ణత ఉండాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పదో తరగతి పరీక్షల వేళ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి స్టడీ అవర్స్ నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. వారిని కొన్ని అంశాలపై ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. పదో తరగతి విద్యార్థులు ఇప్పటివరకు ఎలా చదువుతున్నారు అనే అంశంపై ప్రతి విద్యార్థితో ఆయన మాట్లాడారు. పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తర్వాత మిగిలిన తరగతుల నిర్వహణను కూడా పరిశీలించారు. ఆ తరువాత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పదో తరగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు ఎవరైనా పాఠశాలలకు రాకపోతే వాళ్ళ ఇంటి వద్దకైనా వెళ్లి వారిని పాఠశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గత సంవత్సరంలో వచ్చిన రిజల్ట్ కంటే మెరుగ్గా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిసిఇబి సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎస్‌కెవి ప్రసాదరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

శనగల ధర పతనం

(మొదటిపేజీ తరువాయి)

సాధారణ విస్తీర్ణం ఉండగా ఈ ఏడాది కేవలం 20,107 హెక్టార్లు సాగయింది. గతేడాది 24,186 హెక్టార్లు సాగు చేశారు. గతేడాది కన్నా నాలుగు వేల హెక్టార్లు సాగు తగ్గింది. పైగా సకాలంలో వర్షాలు కురవనందున సాగు జాప్యం జరిగింది. పంట సాగు చేశాక ఎండుతెగులు వచ్చి ఇంకా దిగుబడిపైనా ప్రభావం చూపుతోంది. దిగుబడి వాతావరణం సానుకూలంగా ఉంటే ఎకరాకు 8 నుంచీ 10 క్వింటాళ్లు వస్తుంది. ఏడాది 5 క్వింటాళ్లు కూడా వస్తాయో, లేదో సందిగ్ధంగా మారింది. కోతలు మొదలు పెట్టి నూర్పిడి చేస్తే గానీ దిగుబడి విషయం తేలదు. ఎకరాకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టారు. ఈ లెక్కన 5 క్వింటాళ్లు వస్తే ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం ఎకరాకు రూ.10 వేల నుంచీ 20 వేల నష్టం తప్పదంటున్నారు.

దిగుమతులు నిషేధించాలి

రైతు సంఘం నేత జయంతిబాబు

శనగలతో పాటు కందులు, పెసలు, మినుములు, బర్మా, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి 2026 వరకూ దిగుమతులకు అవకాశం కల్పించారని, ఇక్కడ రైతులకు ధరలు రావాలంటే దిగుమతులపై నిషేధం పెట్టాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు కోరారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా లేనందున పంట దిగుబడి కూడా తగ్గి రైతులకు నష్టం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలన్నారు. అన్నిరకాల పంటలు చేతికొచ్చే సరికి ధరలు పతనమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా వయోజన విద్య కన్వీనర్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం హనుమంతరావు అధ్యక్షతన వయోజన విద్య వాలంటీర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో పదిమంది నిరక్షరాస్యులకు ఒక వాలంటరీను నియమించినట్లు తెలిపారు. అనంతరం వాలంటీర్లకు మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు నాగబోతు సుజాత, సిసి వెంకయ్య, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 51/2020

గర్రె రమణ ...... వాది

వర్సెస్

అమర వెంకట శివప్రసాద్ .... ప్రతివాదిటు,

అమర వెంకట శివప్రసాద్,
తండ్రి: వెంకటనారాయణ,
10వ వార్డు, విజయలక్ష్మివీధి,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

అను వారికి పై నెంబరు వాజ్యంలో ప్రతివాది అయిన నీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పత్రికా ప్రకటన కొరకు ఆర్డర్ వేసియున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట తేదీ: 20-03-2025న ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా మీతరపు వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపు కొనవలెను. లేని యెడల మీపరోక్షమందు తీర్మా నించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: **20-03-2025**

ఇట్లు
షేక్ మహబూబ్ అలి,
అడ్వకేట్, మార్కాపురం.

---

20 రాష్ట్రాలు..213 ఎఫ్ఐఆర్‌లు..

(మొదటిపేజీ తరువాయి)

చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.నాగభూషణం నేతత్వంలో ఒక బందాన్ని ఢిల్లీకి పంపించారు. ఢిల్లీలో నిందితుడు జతిన్‌ను పట్టుకుని అరెస్ట్ చేసి.. విచారించగా పలు విషయాలు తెలిశాయి. ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఆన్‌లైన్‌లో ప్రభుత్వం ద్వారా వస్తున్న ప్రకటనలను గమనించి వాటి సారాంశం తెలుసుకొని, దానికి సంబంధించిన ఉద్యోగస్తులకు ఫోన్లు చేసి ఆ ప్రకటనకు సంబంధించిన అధికారులమని వారిని నమ్మబలుకుతారు. ప్రభుత్వం నుండి నగదు బదిలీ చేస్తామని వారి ఫోన్ పేఅకౌంట్ లోని యూపీఐ ఐడిని తెలుసుకొంటారు. సదరు యూపీఐ ఐడిని సైబర్ నేరస్తులు బ్లిక్కిట్ అనే ఆన్లైన్ డెలివరీ అప్లికేషన్ ద్వారా అనేక రకాలైన వస్తువులను కొని వాటి రుసుమును బాధితుల అకౌంట్ నుండి బదిలీ అయ్యే లాగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను వారి వాట్స్‌యాప్ ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టుకొని ప్రభుత్వ పథకాల్లో భాగంగా జనని సురక్ష యోజన పథకం ద్వారా బాలింతలకు డబ్బులు బదిలీ చేస్తామని చెప్పి అంగన్వాడీ టీచర్లను, బాలింతలను మోసం చేసి వారి అకౌంట్లో ఉన్న నగదును దొంగిలిస్తున్నట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. నిందితులు ఢిల్లీలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసిలో సైబర్ క్రైమ్ కార్యకలాపాలను నిర్వహిస్తూ వచ్చారు. కాల్ డేటా విశ్లేషణలో నేరస్థులు 96 సిమ్ కార్డులను ఉపయోగించి 132 మందిని మోసం చేశారు. ఎపిలో 107 మందిని, తెలంగాణలో 12 ,ఉత్తర ప్రదేశ్ లో 3, రాజస్థాన్ లో 7, జార్ఖండ్‌లో ముగ్గుని మోసం చేశారు. పోలీస్ విచారణలో నిందితులు గతంలో పోరుమామిళ్ల, కడపలో సైబర్ మోసం కేసులలో 2023 జనవరిలో పోలీసులు అరెస్టు చేసినప్పుడు వారినుంచి అనేక బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. 20 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలలో మొత్తం 213 ఎఫ్ఐఆర్‌లు వీరిపై నమోదయ్యాయి. సుమారు రూ.4 కోట్ల మేర మోసం చేసినట్లు తేలింది. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మీడియాతో మాట్లాడుతూ చీరాలలో నమోదయిని ఈ కేసును సవాలుగా తీసుకుని ఐటీ కోర్ బృందం, జిల్లా పోలీసుల నేతత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఈ కేసులో ముద్దాయిల నుంచి రూ.1,90,000 నగదు, 3 సెల్ ఫోన్లను 15 సిమ్ కార్డులను, 2 ఎటిఎమ్ కార్డు లు, 4 బ్యాంక్ పుస్తకాలను దర్యాప్తులో బాగంగా మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేశామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ పథకాల పేరుతో మీకు కాల్ చేస్తే సంబంధిత అధికారులను సంప్రదించాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కేసు దర్యాప్తులో, ఛేదనలో విశేష కషి చేసిన చీరాల 2 టౌన్ సిఐ బి.నాగభూషణం, ఆర్.ఐ టి.శ్రీకాంత్, ఐ.టి కోర్ టెక్నికల్ టీం ఎస్.ఐ షేక్. నయాబ్ రసూల్, చీరాల 2 టౌన్ ఎస్.ఐ నాగశ్రీను, ఐ.టి కోర్ టెక్నికల్ టీం కానిస్టేబుళు డి.సురేష్, కె. రాము, మహిళా కానిస్టేబుళ్లు ఐ. కీర్తి, డి. తబితను ఎస్పీ అభినందించి, క్యాష్ రివార్డులను అందజేశారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ శ్రీ గురుదత గ్రానైట్స్, ప్రొ: శ్రీ కొప్పోలు తిరుపతి రెడ్డి, సర్వే.నెం.209/18, అయ్యపురాజుపాలెం రోడ్డు, మర్రిచెట్లపాలెం గ్రామం, బూదవాడ గ్రామ పంచాయితీ, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523226. **2. శ్రీ కొప్పోలు తిరుపతి రెడ్డి, (తనఖాదారు)**, తండ్రి: కొప్పోలు పెద వెంకటయ్య, అయ్యపురాజుపాలెం గ్రామం, నిప్పట్లపాడు గ్రామ పంచాయితీ, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523226. **3. శ్రీ జెక్కిరెడ్డి కోటిరెడ్డి (హామీదారు)**, తండ్రి: పిచ్చి రెడ్డి, ఓబచెట్లపాలెం గ్రామం, దేవరపాలెం పోస్ట్, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523226.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ కొప్పోలు తిరుపతి రెడ్డి కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.21-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.20-09-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.21-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి-1: ప్రకాశం జిల్లా, చీమకుర్తి ఎస్.ఆర్.ఓ, బుదవాడ్ గ్రామం మరియు పంచాయితీ, ఈ.వి.ఆర్ తేది: 15.03.2024 ప్రకారం సర్వే.నెం.209/18లో ప్రస్తుత విస్తీర్ణం 711.11 చ.గ.లు, (డాక్యుమెంట్ ప్రకారం) 726 చ.గ.ల భూమిలో ఫ్యాక్టరి భవనం/షెడ్ కొప్పోలు తిరుపతి రెడ్డి గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** బొడ్డుకూరపాడు రోడ్డు, **దక్షిణం:** గోరంట్ల వెంకటరావు గారి భూమి, **పడమర:** రెబ్బా వెంకటేశ్వర్లు గారి భూమి, **ఉత్తరం:** గుజ్జుల ఏరుకలయ్య గారి భూమి. (డాక్యుమెంట్ నెం:1610/2001, తేది.12.11.2001, 924/2002, తేది. 30.09.2002 & 291/2008, తేది.18.03.2008) స్థలం యొక్క కోఆర్డినేట్లు-15.592707,79.773267.

ఆస్తి-2: ప్రకాశం జిల్లా, చీమకుర్తి ఎస్.ఆర్.ఓ, నిప్పట్లపాడు గ్రామం మరియు పంచాయితీ, సర్వే.నెం.374/3లో ఎకరా 0.19 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలం, డాక్యుమెంట్ నెం.603/2009 కొప్పోలు తిరుపతి రెడ్డి గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** కొప్పోలు చిన వెంకటయ్య గారి భూమి, **దక్షిణం:** చిన్నపురెడ్డి కోటిలింగం గారి భూమి, **పడమర:** కొప్పోలు మొండయ్య గారి భూమి, **ఉత్తరం:** మారిచెట్లపాలెం నుండి బొద్దికూరపాడు రోడ్డు. (తేది. 20.03.2009, సేల్ డీడ్ నెం. 603/2009లో పేర్కొన్న ఆస్తి వివరణ) స్థలం యొక్క కోఆర్డినేట్‌లు-15.592707,79.773267.

తేది: 17-02-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పంగులూరు : విద్యుత్ సబ్ స్టేషన్‌లో విస్తరణ పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ గోరంట్ల అనిల్ కుమార్ శుక్రవారం తెలిపారు.

CHANGE OF NAME

I, **BHAVANAM CHINNA RANGAMMA** (Old Name), D/o. Bhavanam Venkateswara Reddy, resident at D.No.7-40-A, Near Brahmam Gari Temple, Uppugunduru Village, Naguluppalapadu Mandal, Prakasam Dt, Andhra Pradesh- 523186. I Have Changed my name as **PAMMI RAMADEVI** (New Name), W/o. Pammi Srinivasa Reddy, Before Marriage certifyed name was **Bhavanam Chinna Rangamma** After Marriage **Pammi Ramadevi** Both of same name same person, Hereafter my name is know as **PAMMI RAMADEVI**, vide affidavit dated 04-02-2025, before public Notary, Ongole.

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:411/2021

నెల్లూరి అల్లూరయ్య ...... వాది

వర్సెస్

పదుచూరి రమేష్‌బాబు ...... ప్రతివాదిటు,

పదుచూరి రమేష్‌బాబు,
తండ్రి: శ్రీమన్నారాయణమూర్తి, వ్యాపారం,
ఇంటి నెం: 3/287, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

అను వారికి పై నెంబరు వాజ్యంలో ప్రతివాది అయిన నీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పత్రికా ప్రకటన కొరకు ఆర్డర్ వేసియున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట తేదీ: 27-02-2025న ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా మీ తరపు వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మా నించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : **27-02-2025**

ఇట్లు
షేక్ మహబూబ్‌అలి,
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 69/2021

OS No : 230/2021

పొట్టేళ్ల జయమ్మ .... పిటిషనరు /వాది

మరియు

వడ్డెబోయిన హనుమాయమ్మ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To

D1) వడ్డెబోయిన హనుమయమ్మ,,
భర్త లేటు వడ్డెబోయిన సుబ్బారెడ్డి, పొదవారిపాలెం,
పొందూరు గ్రామం, టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.

D2) వడ్డెబోయిన అశోక్ రెడ్డి,
తండ్రి లేటు సుబ్బారెడ్డి, పొదవారిపాలెం,
పొందూరు గ్రామం, టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల IA, దావా నందు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపియున్ననూ మీకు జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీ హాజరు నిమిత్తం తేది:28-02-2025 న వాయిదా అయిఉన్నది. ఆ రోజున ఉదయం 10-30 ని.లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీఆక్షేపణలు తెలియ జేయగలరు లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది: 21-02-2024

ఇట్లు
ఉడుతా రవికుమార్
న్యాయవాది, ఒంగోలు.
సెల్ : 9440236046

'ఈ శ్రమ' కార్డు తప్పనిసరి

ప్రజాశక్తి- భట్టిప్రోలు : కార్మికులకు ఈ శ్రమ కార్డు తప్పనిసరిగా ఉండాలని కార్మిక శాఖ అధికారి జి. ప్రభాకర్‌రావు తెలిపారు. మండల పరిధిలో పెదపులివెర్రు గ్రామంలో అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి ఉషారాణి, ఎంపిడిఒ వెంకటరమణ, ఎపిఎం శ్రీమన్నా రాయణ, ఎపిఒ పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: TENALI

I.A.No.1594/2023
and
OS No:649/ 2023

Between:
Nagisetty Anjaneyulu ...Plaintiff(Petitioner)
And
Boppa Siva Kumari & Others ..... Defendants(Respondents)

To.
D4) Bandaru Mrudula,
D/o.Late Venkateswara Rao,
W/o.prasad,
R/o. Near Veera Mallu
Kotaiah Function Hall,Repalle,
Presently Bapatla Dt.

పై నెంబరు దావాలో 4వప్రతివాది మరియు I.A.No.1594/2023 in O.S.No. 649/2023 పిటీషనులో 4వ రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టువారి నుండి సమన్లు /నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నందున మీకు సమన్లు /నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-03-2025కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేది : 04-03-2025

పరిశా రవీంద్ర బాబు,
కరేటి శ్రీనివాసరావు,
చిట్టా శారదా,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్
తెనాలి, గుంటూరుజిల్లా
సెల్ : **9848356442**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

EA No : 127/2023

EP No : 56/2022

OS No : 53/2017

యాదాల శ్రీనివాసరావు (డైడ్) మరియు ముగ్గురు ఇతరులు .....వాది /DHRs

మరియు

కొణిదన రామస్వామి(డైడ్)మరియు ముగ్గురు ఇతరులు .... ప్రతివాదులు /JDRs

To

R2) కొణిదన అంజమ్మ,
భర్త లేటు కొణిదన రామస్వామి తెల్లపాడు గ్రామం,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా

R3) కొణిదన జగదీష్,
తండ్రి లేటు కొణిదన రామస్వామి, తెల్లపాడు
గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

R4) కొణిదన భ్రమరాంబిక,
తండ్రి లేటు కొణిదన రామస్వామి, తెల్లబాడు
గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల EA నందు మరియు EP నందు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపి యున్నను మీకు జారీ కానందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీహాజరు నిమిత్తం తేది:24-02-2024న వాయిదా అయిఉన్నది ఆ రోజున ఉదయం 10:30కి మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 21-02-2025

ఇట్లు
ఉడతా రవికుమార్
న్యాయవాది ఒంగోలు
సెల్ : 9440236046

బాపట్లకు 300 గృహాలు మంజూరు

ప్రజాశక్తి-బాపట్ల




ఎన్‌టిఆర్ గహ నిర్మాణ పథకం ద్వారా బాపట్ల పట్టణానికి 300 గహాలు మంజూరైనట్లు గహ నిర్మాణ శాఖ డిఇ కట్టా శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాపట్ల పట్టణంలో ఇప్పటి వరకూ 75 గహాల నిర్మాణాలకు అనుమతులు మంజూరైనట్లు తెలిపారు. ఒక్కొక్క గహనిర్మాణానికి రూ.2.50 లక్షలు మంజూరు చేస్తారని తెలిపారు. సొంత స్థలం ఉండి గహాలు నిర్మించుకోలేని పేదలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా గహాలు నిర్మించుకునే అర్హులైన ఎస్‌టిలకు రూ రెండున్నర లక్షలతోపాటు అదనంగా మరో రూ.75 వేలు, ఎస్‌సిలకు రూ. 50 వేలు మంజూరు చేస్తారన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన గహ నిర్మాణ లబ్ధిదారులకు మూడు శాతం వడ్డీతో లక్ష రూపాలయ రుణ సదుపాయం కల్పిస్తారని తెలిపారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవాని పాలెం మండలాలకు 1100 గృహాలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. .



వివాహ వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

వివాహవేడుకల్లో మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి- సంతమాగులూరు : సంతమాగులూరులో శుక్రవారం విశ్రాంత ఎంపిడిఒ కూరపాటి సాంబశివరావు కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర విధ్యుత్ శాఖ మంత్రి గొటిపాటి రవికుమార్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేవూరి వాసురెడ్డి, మాజీ ఎంపిపి సన్నెబోయిన ఏడుకొండలు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఎస్.గురు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న వరికూటి అశోక్‌బాబు

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి- వేమూరు :

వేమూరు నియోజకవర్గ పరిధిలోని చుండూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఈమని వీరారెడ్డి-కష్ణకుమారి దంపతులు కుమారుడి వివాహా వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ వరికూటి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అప్పిరెడ్డి, ఎస్‌పి.రెడ్డి,జాలాది రూబేను, పాల్గొన్నారు.

జడ్‌పి హైస్కూల్‌లో తనిఖీ

ప్రజాశక్తి -వేటపాలెం

పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను చీరాల డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గంగాధర్ రావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్లు, డైరీలు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో క్రీడా వికాస కేంద్రం ప్రారంభానికి సంబంధించిన విషయాల గురించి ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సైనిక లాంఛనాలతో...

ఆర్మీ జవాను వెంకట్ అంత్యక్రియలు

ప్రజాశక్తి కర్లపాలెం /బాపట్ల

ఆర్మీ జవాను పరిశా మోహన వెంకట్ అంత్యక్రియలు సైనిక లాంఛనాలతో శుక్రవారం నిర్వహించారు. రాజస్తాన్‌లో మతి చెందిన ఆర్మీ జవాన్ మృతదేహాన్ని గురువారం రాత్రి పిట్టలవానిపాలెంకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలువురు మోహన వెంకట్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమ యాత్రలో ఆర్మీ అధికారులు, మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాజీ సైనికులు పాల్గొన్నారు. స్మశాన వాటిక వరకూ అమర్ రహే వెంకట్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం ఆర్మీ జవానులు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. కుటుంబ సభ్యులు వెకంట్ చితికి నిప్పంటించారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, జనసేన నాయకుడు శివన్నారాయణ మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాంద్ర సాంబశివరావు నివాళులర్పించారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి గుణ శీలా సుగుణ వీర సైనికుడిని కోల్పోయి కన్నీరు మున్నీరవుతున్న వెంకట్ తల్లి శివ పార్వతి, భార్య గాయత్రి, కుమార్తె చిన్నారిని ఓదార్చారు. అంతియాత్రలో రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, మాజీ సైనికులు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.




గాలిలోకి కాల్పులు జరుపుతున్న ఆర్మీ జవాన్లు

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి -రేపల్లె

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు కృషి చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారి ఎన్.రామలక్ష్మి ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో పిఒలు, ఎపిఒలు, రూట్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ రామలక్ష్మి మాట్లాడుతూ రేపల్లె సబ్ డివిజన్‌లో పట్టభద్రులు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో 13, వేమూరు నియోజకవర్గంలో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఎవరైనా అల్లర్లు సష్టించినా, గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణకు 48 గంటల ముందు అభ్యర్థులు ప్రచారాలు నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుడులు, చర్చిలు, మసీదులు, వైద్యశాలల సమీపంలో ప్రచారాలు నిర్వహించరాదని తెలిపారు. ఆయా ప్రదేశాలలో ప్రచారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధులపై పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పిఒలు, ఎపిఒలు, రూట్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ రామలక్ష్మి



రెడ్ బుక్ అధ్యయనం చేస్తున్న నాయకులు

'రెడ్‌బుక్' అధ్యయనం

ప్రజాశక్తి -బాపట్ల

రెడ్ బుక్ డే సందర్భంగా పట్టణంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సాంఘిక అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగం విప్లవం అనే ప్రసిద్ధ లెనిన్ పుస్తకాన్ని చదివి చర్చించారు. సిపిఎం జిల్లా నాయకులు కొండయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందర్ , ఎస్. అనిల్ కుమార్ , సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై. భాస్కరరావు,కె.నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకురాలు సుభాషిణి,వసంతరావు పాల్గొన్నారు.

మాతృభాష దినోత్సవం

ప్రజాశక్తి- బాపట్ల

మానవుల అస్తిత్వం, మనుగడ మాతృభాషపైనే ఆధారపడి ఉంటుందని బాపట్ల తహశీల్దారు షేక్ సలీం తెలిపారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సంస్కృతి పరిరక్షణ మాతభాషతోనే సాధ్యపడుతుందన్నారు తెలుగు లిపికి, తెలుగు పద్యానికి, తెలుగు తల్లికి బాపట్ల పుట్టినిల్లు అని చరిత్రను ఆమె గుర్తు చేశారు .భాషా ప్రయుక్త రాష్ట్ర వాదన ఇక్కడే పుట్టిందన్నారు. భాష ప్రాతిపదికగా దేశంలో ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి. సాయిబాబు, గుడిపూడి సర్పంచి హనుమాంజి, ఆర్ఐ యలమంద, సీతామహాలక్ష్మి, గౌరి, సాగర్ పాల్గొన్నారు.

అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాత భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు కవులు, రోటరీ క్లబ్ సభ్యులు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, గాడేపల్లి దివాకర దత్తు, శతావధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం, సజన కార్యదర్శి అనీల్ కుమార్‌ను రోటరీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, అలహరి హరిప్రసాద్, బాచిన పూర్ణ చంద్రరావు, పసుపులేటి ఆంజనేయులు, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, భువనేశ్వరి, నరసింహారావు పాల్గొన్నారు.

రేపల్లె : మాతభాషను కాపాడుకునేందుకు సజనాత్మక విధానాలపై దష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టిసి.రవి చంద్ర కుమార్ తెలిపారు. స్థానిక ఎబిఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ మువ్వా వషాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాష పట్ల చైతన్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ ఎ. కోటేశ్వరావు, నరసయ్య, ఎం.దాసు, బాలగురవయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాపట్లలో తెలుగు తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్ననాయకులు



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ కృష్ణ ప్రసాద్

రూ.4లక్షల కోట్లతో అభివృద్ధి పనులు : ఎంపీ

ప్రజాశక్తిలి-వేటపాలెం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లిలో ఇటీవల మృతిచెందిన టిడిపి సీనియర్ నాయకులు నక్కల ఆంజనేయులు కుటుంబ సభ్యులను శుక్రవారం ఎంపీ పరామర్శించారు ఈ సందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూ దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ శరవేగంగా పరుగులు పెడుతుందన్నారు. ఒక ఇంజన్ ప్రధాన నరేంద్ర మోడీ కాగా, రెండో ఇంజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగా ఆయన అభివర్ణించారు. బాపట్ల పార్లమెంటుకు సంబంధించి విజయవాడ నుంచి గూడూరు వరకు రెండు లైన్లు, ప్రాజెక్టును అడిగిన వెంటనే మంజూరు చేసినట్లు తెలిపారు. రేపల్లె నుంచి తెనాలికి రైల్వే లైన్ కోసం మూడువేల కోట్ల రూపాయలతో మంజూరు చేసినట్లు వెల్లడించారు గుంటూరు నుంచి నిజాంపట్నం ఫోర్ లైన్ నేషనల్ హైవే డిపిఆర్ మంజూరు చేసినట్లు తెలిపారు. 216 జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా ఈస్ట్ గోదావరి నుంచి ఒంగోలు వరకు విస్తరించనున్నట్లు తెలిపారు. అమరావతి పోలవరం ఇరిగేషన్‌ను అభివృద్ధి చేసుకోవడం వలన పెద్దపెద్ద ఇండస్ట్రీలు వస్తాయన్నారు.

'వెలిగొండ' విషయంలో

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వాలు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి



మాట్లాడుతున్న కొండారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసే విషయంలో టిడిపి, వైసిపి రెండు ప్రభుత్వాలూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి విమర్శించారు. కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు జగన్ వల్లే ప్రాజెక్టు ఆగిపోయిందని చెబుతున్నారని, కానీ 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేకపోయిందో సమాధానం చెప్పాలన్నారు. 2024-25కు సంబంధించి రూ10,200 కోట్లు అవసరమని రీ ఎస్టిమేట్‌ను ప్రభుత్వం తయారు చేయగా రూ.6,197 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. బడ్జెట్లో కేటాయింపులు తగిన విధంగా ఉండటం లేదని, పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. 2025 వరద సీజన్ నాటికి పనులు పూర్తి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలన్నారు. బడ్జెట్లో తక్షణమే తగినన్ని నిధులు కేటాయించాలని, లేకుంటే బడ్జెట్ సమావేశాల్లో వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతోనే వెనుకబాటుతనం పోతుందని, పశ్చిమ ప్రాంతానికి నీరు రావడం ద్వారా వెలుగు వస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు, నాయకులు నరేంద్ర పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా బాలబ్రహ్మాచారి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



బాలబ్రహ్మాచారిని అభినందిస్తున్న దృశ్యం

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారి ఎన్నికయ్యారు. శుక్రవారం ఒం గోలు హౌసింగ్ బోర్డులోని బాల బ్రహ్మాచారి నివాసం వద్ద కమిటీ సభ్యులు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులుగా ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారిని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ప్రత్తిపాటి బాల బ్రహ్మాచారిని సంఘ రాష్ట్ర అధ్యక్షులు చేవూరి రామస్వామి, ప్రధాన కార్యదర్శి ఫిరంగి చంద్ర శేఖర్, నగరంలోని విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు, కమిటీ సభ్యులు బాల బ్రహ్మాచారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మై కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ కొండూరి విశ్వసేన్, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు సుతారం శ్రీనివాసులు, గోనుగుంట బ్రహ్మేందకుమార్, సిఎస్ బాబు, ఆదిమూలం సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పూరి రామారావు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కాలేజీలో మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అమ్మ భాష మాతృభాష అని, మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని పలువురు పేర్కొన్నారు. శనివారం నాడు స్థానిక సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు అంజనా సాయి,శ్రావణి, ఏమిమా, అనూష, హారికబాయ్ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు యామిని అమ్మాజీ, భౌతిక శాస్త్ర అధ్యక్షులు డాక్టర్ ఇందిరా, సుష్మ, సురేష్ పాల్గొన్నారు.

'మానవత' సేవలు విస్తరించాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



మాట్లాడుతున్న సోమిశెట్టి శ్రీనివాసులు

మానవత సేవా సంస్థ కార్యక్ర మాలు విస్తరించాలని ఆ సంస్థ కమిటీ నిర్ణయించింది. శనివారం నాడు మాన వతా స్వచ్ఛంద సేవా సంస్థ, ఒంగోలు శాఖ సమావేశం ఒంగోలులోని సర్వజన ఆరామ క్షేత్రంలో ఒంగోలు శాఖ అధ్యక్షులు తమటం రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా శాఖ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు మాట్లాడారు. మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించాలని, మరణించిన వారికి అంతిమయాత్ర వాహనం ఫ్రీజరీ బాక్సులు ఉచితంగా అందించాలని, మానవత సంస్థ సభ్యత్వం చేర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ నగర కన్వీనర్ మారెళ్ళ సుబ్బారావు కోశాధికారి భోజిరెడ్డి, ఉపాధ్యక్షులు సరభాలింగాచారి, కార్యదర్శి డి. చంద్రశేఖర్, కమిటీ సభ్యులు నరసింహారావుచౌదరి పాల్గొన్నారు.

సంక్షేమ విద్యార్థులకు ప్రేరణ తరగతులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పదోతరగతి పరీక్షల ఒత్తిడి తగ్గించేందుకు పాఠ్యాంశాలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను నివత్తి చేయటానికి ప్రేరణ తరగతులు నిర్వహించారు. శనివారం నాడు సాంఘిక సంక్షేమ శాఖ నేతత్వంలో 58 హాస్టళ్లలో పదో తరగతి చదువుతున్న 934 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రేరణ క్రాసులు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం నాడు ఒంగోలు అంబేద్కర్ భవన్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్ఇన్వన్ స్టడీ మెటీరియల్ ను మరియు స్టేషనరీ మెటీరియల్ ను ముందుగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మనాయక్, డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ప్రెసిడెంట్ నీలిమ, డీఈవో ఏ కిరణ్ కుమార్, డిసిఈబి సెక్రటరీ ఎం శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంఈఓ కిషోర్, సాంఘిక సహాయ సాంఘిక సంక్షేమ అధికారి లింగయ్య పలు హాస్టల్ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

'సంక్షేమ రాజ్యం' దిశగా

ప్రజల్ని చైతన్యపరచాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు



మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజాస్వామ్యం ముసుగులో దోపిడీ సాగి స్తున్న పాలకవర్గాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, 'సంక్షేమ రాజ్యం' సాధన దిశగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కార్యకర్తలు కృషిని పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రక్రియ ద్వారా అధికారం లోకి వచ్చిన పాలకవర్గాలు 'రాజ్యాంగ వ్యవస్థ' కు వక్ర భాష్యం పలుకుతున్నాయని, ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. శనివారం నాడు 'రెడ్‌బుక్ డే' సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్‌లో నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 'రాజ్యం-విప్లవం' అంశంపై మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ ద్వారా అధికారం చేపట్టిన బిజెపి మెజార్టీ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి మైనారిటీగా ఉన్న కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు సంపదను దోచిపెట్టే రీతిలో పరిపాలన గావిస్తున్నట్లు ఆరోపించారు. ప్రజాస్వామ్యం ముసుగులో పెట్టుబడిదారుల సంపదను కాపాడు కోవటం కోసం 'రాజ్యాంగ వ్యవస్థ'ను నిర్మించారే తప్ప ప్రజా సంక్షేమం కోసం కాదన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకునేందుకు 'ఎన్నికల ప్రక్రియ' ఆయుధంగా దోహదపడుతున్నట్లు వివరించారు. దేశంలో కేవలం ఒక్క శాతంగా ఉన్న పెట్టుబడిదారుల వద్ద 50 శాతం సంపద పోగు పడటమే దీనికి చక్కని ఉదాహరణగా పేర్కొన్నారు. కాగా దేశ జనాభాలో 50 శాతంగా ఉన్న 70 కోట్ల మంది ప్రజల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందన్నారు. దేశంలో 543 మంది పార్లమెంట్ సభ్యులకు గాను 350 మంది కార్పొరేట్ కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని, వీరంతా పెట్టుబడిదారులకు సంపదను పెంచేందుకే తోడ్పడుతున్నట్లు వివరించారు. 'సంక్షేమ రాజ్యం'గా ప్రచారం చేస్తున్న పాలకులు ఎవరి సంక్షేమం కోసం పాటుపడుతున్నారో ప్రజలు గుర్తించాలన్నారు. కార్మిక వర్గం నుంచి గానీ, రైతు వర్గం నుంచి గానీ, పేద ప్రజానీకవర్గం నుంచి గానీ ఒక్కరికి కూడా పార్లమెంట్లో ప్రాతినిధ్యం లేదని ఆయన గుర్తు చేశారు. మన కంటే ఏడాది వెనుక స్వాతంత్రం సాధించిన చైనా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. అక్కడ అభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేస్తుండగా, భారతదేశంలో ప్రజల్ని బలహీనులను చేయడంలో పైచేయి సాధించారని చెప్పడానికి అనేకమైన రుజువులు ఉన్నాయన్నారు. ప్రజలను కులం, మతం, ప్రాంతం, వర్గం పేరుతో వైరుధ్యాలను సష్టించటం, ప్రజలను విడదీయడం, ఎన్నికల్లో లబ్ధి పొందడం అనంతరం.. ప్రజల సంపదను దోచుకోవడం అనే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందన్నారు. ప్రజలు చైతన్యవంతులయితే తమ దోపిడీ ఏ మాత్రం కొనసాగదని భావించే పాలకులు మత విద్వేషాలు రెచ్చగొట్టడం, కుంభమేళా, అయోధ్య వంటి సెంటిమెంట్ వేడుకలతో ప్రజలను తప్పుదోవ పట్టించి లబ్ధి పొందడం పరిపాటిగా మారిందన్నారు. దేశంలో అత్యధిక జనాభాగా ఉన్న మెజార్టీ ప్రజలకు చెందవలసిన సంపదను కొద్దిమంది చేతుల్లోకి చెందే రీతిలో ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్న విషయం ప్రజలు గుర్తించాలన్నారు. రోజురోజుకూ కొనసాగుతున్న ఆర్థిక దోపిడీ నుంచి విముక్తులయ్యేందుకు ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరారు. ప్రజాస్వామ్యం ముసుగులోని 'దోపిడీ రాజ్యం' నుండి 'సంక్షేమ రాజ్యం' వైపు అడుగులు వేసేందుకు ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల్ని చైతన్యవంతులను చేయటంతో పాటు, కార్మిక, కర్షక మైత్రి ద్వారా ఐక్య ఉద్యమాలు చేయవలసిన ఆవశ్యకత ఉందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె.రమాదేవి, పి.కల్పన, నగర కమిటీ సభ్యులు తంబి శ్రీనివాసులు, టి.మహేష్, ఎస్‌డి హుస్సేన్, బివి.రావు, కెఎఫ్.బాబు తదితరులు పాల్గొన్నారు.

టైం ఆఫ్‌డే ప్రక్రియను ఉపసంహరించాలి: సిపిఎం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

టైం ఆఫ్ డే పేరుతో చిరు వ్యాపారులపై విద్యుత్ ఛార్జీలు మోపే ప్రక్రియను తక్షణం ఉపసహరించాలని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచలేదంటూనే ఇంధన సర్‌ఛార్జీల పేరుతో ఈ పాటికే వినియోగదారులపై భారాలు మోపిన ప్రభుత్వం, టైం ఆఫ్ డే పేరుతో మరిన్ని భారాలు మోపేందుకు రంగం సిద్ధం చేసిందని శనివారం నాడు ప్రకటనలో పేర్కొన్నారు. పీక్ అవర్ పేరుతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటలు, సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు కొనసాగుతుందని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఆఫ్ పీక్ పేర్కొన్నారు. ఈ సమయాల్లో వాడుకునే విద్యుత్ వినియోగంపై అదనపు భారం మోపేందుకు విద్యుత్ కంపెనీలు రంగం సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయటానికి ప్రభుత్వం యోచిస్తోందని, వేసవికాలంలో అదనపు విద్యుత్తు వినియోగించుకునే అవకాశం ఉన్నందున వినియోగదారుల నుంచి అదనంగా రాబట్టేందుకు ప్రభుత్వం వ్యూహం పన్నుతుందని, ఆ ప్రయత్నాన్ని తక్షణం ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కగార్ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపేయాలి

వామపక్షాలు, దళిత, ప్రజాసంఘాల ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కొన్ని నెలలుగా మధ్యభారతంలో ఆదివాసీలపై, గిరిజనులపై కేంద్రంలోని నయా ఫాసిస్ట్ మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ పేరుతో క్రూరమైన దమనకాండను కొనసాగిస్తూ మారణ హోమాన్ని సష్టిస్తోందని, అటవీ సంపదను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టే లక్ష్యంతో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయాలని వామపక్ష, విప్లవ, దళితుల హక్కుల, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ జిల్లా నాయకులు వీరారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దండకారణ్యంలోని విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని, ఆదివాసీలను నిర్వాసితులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే గొంతులను ప్రజాస్వామికవాదులను అర్బన్ నక్సల్స్ పేరుతో క్రూర నిర్బంధాలతో మధ్యభారతాన్ని నెత్తుటిమయం చేస్తోందన్నారు. కగార్‌కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బలమైన ప్రజాఉద్యమం నిర్మించాలని, దీనిలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని కోరారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన తర్వాత రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కి ఆదివాసీ ప్రాంతాలలో సహజ సంపదలను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడానికి ఆపరేషన్ కగార్ తీసుకొచ్చారన్నారు. ఈ సంపద ఆదివాసీలది మాత్రమే కాదని, దేశ ప్రజలందరిదని పేర్కొన్నారు. అందుకోసం దేశ ప్రజల సమస్యగా భావించి.. ఈ ఆపరేషన్ హింసాకాండను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ అనుసరిస్తున్న పాసిస్టు పద్ధతులను సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెట్టడాన్ని ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు.

ఈ సభలో ఆదివాసీ హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఆంజనేయులు, ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ, ఏఐకేఎంఎస్ నాయకులు కొంగర నరసింహం, రెడ్ ఫ్లాగ్ నాయకులు సుబ్బారావు, ఐఎల్‌పి నాయకులు సుందరం, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రాజశేఖర్, సిపిఐ సీనియర్ నాయకులు నూనె మోహన్‌రావు, ప్రకాష్‌రావు, రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు నాంచార్లు, ఐఎఫ్టియు నాయకులు మోహన్, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి సాగర్, ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు సుధాకర్, క్రాంతి, నరసింహారావు, ప్రజా కళామండలి నాయకుడు కోటి, విరసం నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి అభివృద్ధికి ప్రత్యేక కృషి

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రత్యేక కృషి చేస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బొడ్డుచావిడి వద్ద నుంచి నాజ్ సెంటర్ వరకు రూ.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. కనిగిరి పట్టణ సుందరీకరణలో భాగంగా నాణ్యత ప్రమాణాలను పాటించి రోడ్డును త్వరగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఉగ్ర సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డేనియల్ జోసెఫ్, మేనేజర్ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి సువర్ణ కుమార్, ఏఈ కోటేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు తమ్మినేని వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భైరవకోన, మిట్టపాలెంనారాయణస్వామి దేవస్థానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి దేవాలయాలను సందర్శించారు. మహాశివరాత్రి ఏర్పాట్ల గురించి ఆయా దేవస్థానాల కార్య నిర్వహణ అధికారులతో సమీక్షించారు. భైరవకోనలో జలపాతం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. టెంట్లు, టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని ఆలయ ఈవో గిరిరాజు నరసింహాబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణలను ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో చెట్లు ఎక్కువగా పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం స్వామి వారి దర్వాజా ముఖద్వారమునకు 30 కేజీల వెండి తొడుగు చేయించిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, బొబ్బూరి రమేష్, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, దొనపాటి మోహన్‌రెడ్డి, చావా సుబ్బయ్య, షేక్.రజ్జబ్‌భాష, భైరవకోన ఇఓ వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-సిఎస్.పురం: మండలంలోని శీలంవారిపల్లిలో నూతనంగా నిర్మించిన నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయ నూతన ప్రారంభోత్సవ వేడుకల గోడపత్రికను కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు విశ్రాంత అధికారి తెలుగుదేశం పార్టీ నాయకులు పిడుగు బాబురావు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ సందర్భంగా పిడుగు బాబురావు మాట్లాడుతూ ఆలయ మహా కుంభాభిషేకాలు మార్చి 6 నుంచి 9 వరకు వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొబ్బూరి రమేష్, నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, రజ్జాబ్‌బాష, చెరుకుపల్లి వెంకటరెడ్డి, దొనపాటి బాలకేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, ఆలా తిరుపతయ్య, షేక్ నాయబ్‌రసూల్, వెంకటకొండయ్య, తవ్వా శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండ జడ్పీ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు, అదేవిధంగా రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఇద్దరు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నర్శింహరావు తెలిపారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పత్తి వెంటకలక్ష్మీనారాయణ, ఎనుబరి ప్రయిజీలు ఈ నెల 16వ తేదీ నుంచి తూర్పుల గోదావరిజిల్లా, రావులపాలెంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో ప్రకాశం జిల్లా తరుపున పాల్గొని మంచి ప్రతిభ కనబర్చి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 23 నుంచి హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 23వ తేది నుండి రాష్ట్రస్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టులో పాఠశాలకు చెందిన బి.చంద్రశేఖర్, డి.ఏడుకొండలు పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

క్షేత్ర పర్యటనలతో అవగాహన

ప్రజాశక్తి-పీసీపల్లి

క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థుల్లో అవగాహన సామర్థ్యం పెరుగుతుందని పీసీపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం కనిగిరి ఏబిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఐటీ విభాగాన్ని విద్యార్థులు పరిశీలించారు. వృత్తి విద్యలో భాగంగా అప్పుడప్పుడు ఇలాంటి క్షేత్ర పర్యటనలు పారిశ్రామిక కేంద్రాల్లో, పరిశీలించటం జరుగుతుందని తెలిపారు. ఇలా చేయటం వలన విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని, ఆలోచన కూడా పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహం, ఆదినారాయణ ఉషారాణి, మషీర పాల్గొన్నారు.

'మా భూములను ఇళ్ల స్థలాలకు ఇవ్వొద్దు'

ప్రజాశక్తి-పీసీపల్లి

మేము సాగు చేసుకుంటున్న భూములను ఇళ్ల స్థలాలకు ఇవ్వద్దని తహశీల్దార్ సిహెచ్ ఉషకు బాధితులు విన్నవించుకున్నారు. సుమారు వందేళ్ల నుంచి సాగు చేసుకుంటూ జీవనం చేస్తున్నామని వారు తెలిపారు. మండలంలోని అడవిలోపల్లి చెందిన చెన్నుపల్లి ఓంకారం, పెద్ద బ్రహ్మయ్య, చిన్న బ్రహ్మయ్య మరియు వీరు వారసులు 7 కుటుంబాల వారు పెద ఇర్లపాడు రెవెన్యూ పరిధిలోని భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. నీటి కోసం గతంలో బావిని త్రవ్వించారు. బావిలో నీరు లేకపోవడంతో ఆ పక్కనే బోరు, మోటారు కూడా ఏర్పాటు చేసుకున్నారు. దీనికి సుమారు 30 సంవత్సరాల నాడు విద్యుత్ శాఖ వారు మోటార్‌కి అనుమతించారు. అడవిలోపల్లిలో కొందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గురువారం రెవెన్యూ అధికారులు ఆ పొలాన్ని పరిశీలించారు. అడవిలోపల్లిలో అనేక ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయని వారు తెలిపారు. ఈ భూములను ఇళ్ల స్థలాలకు ఇచ్చి తమ పొట్ట కొట్టొద్దంటూ కూడా వారు వాపోయారు.

నిమిషం ఆలస్యమైనా..నో ఎంట్రీ..

(మొదటిపేజీ తరువాయి)

పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, 8.30 నుంచి 9.30 వరకు అభ్యర్థులను అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం పరీక్ష మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల వరకు అభ్యర్థులు అనుమతిస్తామని, 15 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందని అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలో ఈ పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించేందుకు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణను సమన్వయ అధికారిగా ఉంటారని, మరో ఏడుగురు జిల్లాస్థాయి అధికారులను లైజనింగ్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ వివరించారు. మొబైల్ ఫోన్లు , స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులందరూ హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో, పరీక్ష రాసే సమయంలో అనుచితంగా ప్రవర్తిస్తే అభ్యర్థులను డీబార్ చేస్తామని, క్రిమినల్ కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు వుంటే నివత్తి చేయడం కోసం కలెక్టరేట్‌లో 8801188046 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు.

1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు

జిల్లాలో మార్చి 1 నుంచి 20 వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం 67 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు 21,624 మంది ప్రథమ, 20,815 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. హాల్‌టికెట్లతో ఉదయం 8:30 గంటలలోపే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత వచ్చే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ కోసం 24 గంటలూ పనిచేసేలా జిల్లా స్థాయిలో 08592-281275 నెంబరుతో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లను ముందుగానే జారీ చేయాలని కళాశాలల యాజమాన్యాలకు కలెక్టర్ స్పష్టం చేశారు. హాల్ టికెట్లు జారీ చేసేటప్పుడు కళాశాల/ హాస్టల్, ఫీజు బకాయిలు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు. హాల్ టికెట్లను 9552300009 నెంబర్‌కు వాట్సాప్‌లో లో హాయ్ అని మెసేజ్ చేయటం ద్వారా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

183 కేంద్రాలలో టెన్త్ పరీక్షలు

మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 183 సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. మార్చి 3 నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు 4,175 మంది విద్యార్థులు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పుకార్లను వ్యాప్తి చేసినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ గ్రూప్-2 మెయిన్స్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు నిషిద్ధ ప్రదేశంగా భావించి 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌లో పోలీస్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నామని, అభ్యర్థుల కోసం అత్యవసర సమయంలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తామన్నారు. అభ్యర్థులకు పరీక్షల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో మెయిన్స్ పరీక్ష పై నిజానిజాలు తెలుసుకోకుండా తప్పుదారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా, షేర్ చేసే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే డయల్ 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్‌పి సూచించారు. సమావేశంలో డిఆర్ఓ బి.చినఓబులేసు, ఆర్ఐఒ ఏ. సైమన్ విక్టర్, డిఈఓ ఏ.కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల: వెలుగొండ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. 4వ తరగతి పూర్తయిన విద్యార్థులు 5వ తరగతిలో, పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరము (ఎంపిసి, బైపిసి) గ్రూపులలో చేరుటకు ఆన్‌లైన్ ద్వారా మార్చి నెల 6వ తేది వరకు దరఖాస్తులు చేసుకొనవచ్చునన్నారు. వివరాలకు 9010159448, 984969 5785 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

లబ్ధిదారులు యూనిట్ నెలకొల్పాలి

పజాశక్తి-వెలిగండ్ల: మండలంలో బీసీ, ఈడబ్ల్యూఎస్ రుణాలకుకు సంబంధించి బల్లవరం, హుస్సేన్ పురం, వెలిగండ్ల గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎంపీడీవో మహబూబ్ బాషా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రుణాలు పొందిన వారు ఖచ్చితంగా యూనిట్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇంటింటికీ తిరిగి దరఖాస్తు చేసుకున్న వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఒంగోలు అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రావణ సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

ఉప్పలపాడు గ్రామంలోని ఎస్టీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు కోరారు. ఎస్టీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ డి.మంజునాథరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాస గృహాలు లేక ఉప్పలపాడు ఎస్టీలు ఒక్కొక్క ఇంట్లో రెండు, మూడు కుటుంబాల వారు నివాసం ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారుల స్పందించి ఉప్పలపాడు ఎస్టీకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇబ్బందులు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి నరసింహులు, జి.ఏసుదాస్, తిరుపతమ్మ, ఏసు తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మెప్మా కార్యాలయంలో శుక్రవారం పురుష పొదుపు సంఘం నమోదు కోసం వచ్చిన వారికి పొదుపు సంఘం యొక్క ప్రాముఖ్యతను కనిగిరి మెప్మా సీఎం కె.రఘు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పురుషులు పొదుపు సంఘం ఏర్పాటు చేసుకోవడం ద్వారా రివాల్వింగ్ ఫండ్, బ్యాంకు లింకేజీ రుణాలను పొందవచ్చని తెలిపారు. బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అని తెలియజేశారు. కనిగిరి మున్సిపాలిటీకి లక్ష్యం 12 సంఘాలు కాగా 14 సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పురుష పొదుపు సంఘాల ఏర్పాటుకు పరిమితి ఏమీ లేదని ఎన్ని సంఘాలనైనా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓ ఎస్ రమణమ్మ, సిఎల్ఆర్ పి దీప్తి పాల్గొన్నారు.

వల వేస్తే 'కోనా'..!

- గాలమేస్తే కొడాయి..
- కిలో ధర రూ.600.. ఆ పైనే..

ప్రజాశక్తి-శింగరాయకొండ

వర్షాల కారణంగా ఎటు చూసినా నీరు కనిపించడంతో చేపలకు కరువు లేకుండా పోయింది. మత్స్యకారులు అటు సముద్రం మీదే కాకుండా ఇటు పెద్ద మన్నేరు, పాలేరు నదులలో కూడా వేట కొనసాగిస్తున్నారు. ఆ వేటలో భారీగా చేపలు పడటం కనిపిస్తోంది. సముద్రం మీదకి వల వేసుకొని వెళితే ఆవల భారీగా ముందుకు సాగిపోతే కోనా చేపలు బాగా పడుతున్నాయి. ఈ కోనా చేపల కోసం మత్స్యకారులు 70 మందితో రింగు వల వేసుకొని భారీ బోట్లతో సముద్రంలోకి వెళతారు. అవి ఒడ్డున తిరిగే చేప కాదు.. సముద్రంలో చాలా దూరం వెళితే తప్ప పడవు. ఈ చేపలను పట్టుకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని మత్స్యకారులు భావిస్తున్నారు. కోన చేపల కోసం రింగు వల తీసుకొని వెళితే ఆ వలలో అధికంగా చేపలు పడతున్నాయి. వాటిని కిలో రూ.670 చొప్పున అమ్మకాలు చేపడుతున్నారు. ఆ చేపను మత్స్యకారుల వద్ద కొనుగోలు చేసిన వ్యాపారులు చెన్నై, కేరళ రాష్ట్రాలకు వీటిని సరఫరా చేస్తుంటారు. అక్కడ అధికంగా ఈ చేపలకు డిమాండ్ ఉండటంతో కిలో ధర రూ.వెయ్యి కూడా అక్కడ ఉంటుందని చెబుతున్నారు. ఆ రింగు వలలోనే ఆ చేపలు పడటంతో మత్స్యకారులు సముద్రంలో సుదూర ప్రాంతానికి వెళ్లి ఆ వేట కొనసాగిస్తున్నారు. ఇక కొడాయి చేపలు గాళాలకు మాత్రమే పడతాయి. ఇవి సముద్రంలో ఉండే చేపలు కాదు మంచినీటిలో ఉండే చేపలు.. మన్నేరు, పాలేరు, ముసి నదులలోనే ఇవి దొరుకుతాయి. వాటికోసం శింగరాయకొండ వద్ద ఉన్న మన్నేరులోని మత్స్యకారులు చిన్నచిన్న బోట్లు వేసుకొని గాలాలు వేసి రాత్రుల సమయంలో వేట కొనసాగిస్తారు. అలా రాత్రి మొత్తం గాలాలతో వేట చేయగా ప్రస్తుతం ఆ చేపలు అధికంగా పడుతున్నాయి. ఆ చేపలు ధరలు కూడా అధికంగానే ఉంటున్నాయి. కేజీ 600 రూపాయల ధర



సముద్రంలో దొరుకుతున్న కోనా చేపలు

పలుకుతున్నాయి. రాత్రుల సమయంలో వేసే గాలాలకే అవి దొరుకుతున్నాయి. ఒక్కో చేప 15 కేజీల వరకు ఉంటుంది. అవి ప్రస్తుతం ఆ గాలాలలో పడి బయటకు వచ్చిన తర్వాత వాటిని మత్స్యకారులతో పాటు యానాదులు కూడా పడుతున్నారు. అవి వ్యాపారుల చేతికి అప్పచెపితే కేజీకి 600 రూపాయలు ఇస్తున్నారని చెబుతున్నారు. అధిక రేటు కారణంగా వీటిని ఇక్కడ తక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈ చేపలను ఇతర రాష్ట్రాలకు వ్యాపారులు సరఫరా చేస్తుంటారు. హౌరాకు వీటిని పంపుతుంటారు. ఆ రాష్ట్రంలో వీటికి ఎక్కువ గిరాకీ ఉండటంతో మత్స్యకారులకు మంచి ఆదాయవనరుగా కొడాయి చేప ఉంది. వల వేసుకొని సముద్రానికి వెళితే కోన చేపలు.. గాలం తీసుకొని నదులకు వెళితే కొడాయి చేపలతో ప్రస్తుతం వేట సాగుతోంది.

హోంగార్డుపై దాడి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అందిన వివరాల ప్రకారం... స్థానిక ఐలాండ్ సెంటర్‌లో వాకా శ్రీనివాసరావు అనే హోంగార్డు గురువారం రాత్రి విధులు నిర్వహిస్తున్నాడు. గుల్లపల్లి కి చెందిన వాగు దినేష్ అనే వ్యక్తి హోంగార్డుపై దురుసుగా ప్రవర్తించాడు. ఆయన విధులను ఆటంకపరిచాడు. అనంతరం దాడికి ప్రయత్నించాడు. దీంతో బాధిత హోంగార్డు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనీల్ కుమార్ కేసు నమోదు చేశాడు. నిందితుడి దినేష్‌ను అదుపులోకి తీసుకొని తెనాలి రెండవ కోర్టులో హాజరు పరిచాడు. న్యాయమూర్తి నిందితుడికి మార్చి 6 వరకూ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి పర్చూరు.

స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షులకు విజన్ బిల్డింగ్‌పై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ రామకష్ణ పేదరికం నుంచి బయట పడాలంటే ఆ కుటుంబంలో ఏఏ కార్యక్రమలు ఉండాలనే అంశంపై అవగాహన కల్పించారు. పేదరికం నుంచి ఎలా బయటపడాలి అనే అంశాలపై చార్టుల ద్వారా ప్రజెంటేషన్ చేశారు.ఆదర్శ గ్రామాల్లో ఉండాల్సిన వసతులు గురించి ఒక్కొక్క సభ్యురాలిని అడిగి తెలుసుకున్నారు. విద్యా, వైద్యం, జీవనోపాదులు పెంపొందించుట, మౌళిక వసతుల గురించి అవగాహన కల్పించారు. ఆదర్శ గ్రామాల్లో రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, స్కూళ్లు, మంచినీటి సదుపాయం, విద్యుత్ సదుపాయం, రవాణా సౌకర్యం ప్రతికుటుంబానికి మరుగుదొడ్ల వసతి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు శ్రీనివాసమూర్తి, విజయ్ కుమార్, ప్రమీల, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామాల్లో పోగయ్యే చెత్త ద్వారా పంచాయతీలు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని డివిజనల్ పంచాయతీ అధికారి బి. శివనారాయణ అన్నారు. మండల పరిధిలోని రామకూరును శుక్రవారం పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాల్లోనూ జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీలు చెత్త నుంచి వర్మి ఎరువును తయారు చేసి మంచి లాభాలు పొందవచ్చునని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె. స్వరూప రాణి, ఇఒఆర్‌డి కె. సుమంత్, గ్రామ పంచాయతీ సర్పంచి, కార్యదర్శి శిరీష, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - చీరాల


ప్రతి ఒక్కరకూ దయ మరియు సహాయం చేసే గుణాన్ని కలిగి ఉండాలని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ తాడివలస దేవరాజు తెలిపారు. చీరాలలోని సెయింట్ మార్స్ లూథరన్ కళాశాలలోచదువుతున్న విద్యార్థులకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ తాడివలస దేవరాజు పెద్ద కుమారుడు తాడివలస జ్ఞానేశ్ పుట్టినరోజు సందర్భంగా పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు శుక్రవారం పౌష్టిక ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. పేదవారికి సహాయం చేస్తూ సమాజ సేవలో పాల్గొనాలని తెలిపారు. తాను చదువుకున్న కళాశాలలోని విద్యార్థులకు సహాయం చేసే అదష్టం తనకు కలగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్, ప్రిన్సిపల్ గారపాటి పుష్ప రాజు , మంజుల ,అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-భట్టిప్రోలు : పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడాలని సిఇఒ చంద్రముణి తెలిపారు. స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జూనియర్ అసిస్టెంట్ స్టెప్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం అభ్యర్ధన మేరకు గుంటూరు డిప్యూటీ కలెక్టర్ సిఇఒ చంద్రముణి, స్టెప్ మేనేజర్ ఆఫీసర్ బి. రాధిక , వెంకట్ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ వెంకట్రావు, ప్రధానోపాధ్యాయుడు ఫణి పార్థసారథి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - చీరాల : న్యాయ సమ్మతమైన బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఎఐటియుసి బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ కోరారు. చీరాలలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి వద్ద యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుఎఫ్‌బియు నాయకులు మాట్లాడుతూ బ్యాంకులలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేసి ఉద్యోగులపై పని భారం తగ్గించాలన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే మార్చి 24,25 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె నిర్వహిస్తామ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, దాసు,శ్రీనివాసరావు,దీవెన్ బాబు,కిషోర్, నెహ్రూ, మేడ వెంకట్రావు, పైడయ్య తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంపీ కృష్ణ ప్రసాద్

ఆంజనేయులుకు నివాళి

ప్రజాశక్తి-వేటపాలెం

టిడిపి సీనియర్ నాయకుడు నక్కల ఆంజనేయులు మృతి తీరని లోటని బాపట్ల ఎంపీ తెన్నేటి కష్ణ ప్రసాద్ తెలిపారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులను ఎంపీ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. తొలుత ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో నక్కల అర్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గవిని వెంకటరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు

చీడ,పీడల నివారణకు 'యాప్'

ప్రజాశక్తి -పర్చూరు

జాతీయ చీడ పీడల పర్యవేక్షణ వ్యవస్థ ఆధ్వర్యంలో ఎన్‌పిఎస్ఎస్‌యాప్ రైతులకు అందుబాటులోకి వచ్చినట్లు అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి డాక్టర్ వేణు బాబు తెలిపారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాగులపాలెం గ్రామంలో శనగ,పొగాకు పొలాల వద్ద విజయవాడకు చెందిన కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ బృందం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాప్‌ను అభివద్ధి చేసిన బందంలోని సభ్యుడు, మొక్కల సంరక్షణ అధికారి బొల్లి వేణుబాబు మాట్లాడుతూ అంతర్జాల అనువర్తనం గూర్చి వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ యాప్ సహాయంతో రైతులు మరియు వ్యవసాయంలో ఆసక్తి గల వ్యక్తులు ఆండ్రాయిడ్ లేదా ఐఫోన్ మొబైల్ సాయంతో తమ పంట పొలంలో చీడపీడల ఫొటోలు తీసి ఎన్‌పిఎస్ఎస్ మొబైల్ యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే ఆ పురుగును /తెగులును గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలను సైతం సూచిస్తుందని తెలిపారు. అదేవిధంగా 15 రకాల ముఖ్య పంటల్లోని పురుగులు మరియు తెగుళ్ళ ఉధతి సమాచారం (తక్కువ, మద్యమం, భారీస్థాయి) వంటి అంచనా సమాచారం అందించగానే ఆ ఉధతికి తగ్గట్టుగా చీడపీడల నివారణ చర్యలను ఈ యాప్ సిఫారసు చేస్తుందని తెలిపారు. రైతులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు డాక్టర్ కొల్లా వీరయ్య చౌదరి, డాక్టర్ ప్రేమ్ రజిత, ఎడిఎ మోహన్ రావు, ఎఒ రామ్మోహన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

వైసిపి అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా లలిత కుమారి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

వైసిపి వేమురు నియోజకవర్గ అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా భట్టిప్రోలు ఎంపిపి దావూరి వెంకట లలితకుమారి నియమితులయ్యారు. వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో లలితకుమారిని అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా డివి.లలిత కుమారి మాట్లాడుతూ తన నియమకానికి కృషి చేసిన మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి, వరికూటి అశోక్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అంగన్‌వాడీల పట్ల, మహిళల పట్ల, యానిమేటర్ల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దుయ్యబడుతూ అశోక్ బాబు ఆధ్వర్యంలో గతంలో పోరాటం నిర్వహించినట్లు తెలిపారు. పోరాడటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. అంగన్‌వాడీ సమస్యలను గాలికి వదిలేసిందని తెలిపారు.రాబోయే ఎన్నికలలో వేమూరు నియోజవర్గం నుంచి వరికూటి అశోక్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని తద్వారా జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా లలితకుమారిని వైసిపి నాయకులు, అభినందించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఇఇ నల్లూరి మస్తాన్‌రావు

ప్రజాశక్తి- అద్దంకి

శింగరకొండలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి దృష్టి సారించినట్లు విద్యుత్ ఇఇ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. శింగరకొండలో విద్యుత్ లైన్లను మార్పు చేయాల్సి ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కళ్యాణమండపం నుంచి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెళ్లే మెట్ల దారి వెంబడి ఎల్‌టి లైన్‌ను మార్చనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య సత్రం నుంచి నరసరావుపేట రోడ్డు లోని ఆర్చి వరకూ విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేసి దేవస్థానం సమీపంలో మూడు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా టిటిడి కళ్యాణమండపానికి ప్రత్యేకంగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో నేషనల్ హైవే కి ఇబ్బందికరంగా ఉన్న రోడ్డు క్రాసింగ్ తీసేందుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సింగరకొండ దేవస్థానం సహాయ కమిషనర్ మరియు ఖాది నిర్వహణ అధికారి తిమ్మనాయుడు ఎంఎడిఇ, ఎఇలు, టెక్నికల్ ఎడిఇ బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమయ్య

మంత్రి 'నిమ్మల' ప్రకటన మోసపూరితమే.!

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సోమయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' పరిధిలోని నిర్వాసితుల విషయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటన మోసపూరితంగా, అన్యాయం చేసే విధంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య విమర్శించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో నిమ్మల రామానాయుడు విలేకరుల సమావేశంలో పలు విషయాలు వెల్లడించారన్నారు. వెలిగొండ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం రూ.880 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగిందన్నారు. ముంపు గ్రామాలలోని కుటుంబాల సంఖ్యను భారీగా తగ్గించి చేతులు దులుపుకునే విధంగా ఆ ప్రకటన ఉందన్నారు. ప్యాకేజీ పైకం తగ్గించడం అంటే నిర్వాసితుల సంఖ్యను కుదించడమేనని ధ్వజమెత్తారు. జనవరి 2025లో జిల్లా కలెక్టర్, ఆర్అండ్ఆర్ రాష్ట్ర కమిషనర్‌లు ప్రభుత్వానికి పంపిన నివేదికలో మొత్తం 7,555 నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయని తేల్చడం జరిగిందన్నారు. ఒక్కో నిర్వాసితుడికి రూ.12.50 లక్షలు చొప్పున ఆర్అండ్ఆర్ ప్యాకేజీగా చెల్లించనున్నట్లు అప్పట్లో చెప్పడం జరిగిందన్నారు. పునరావాస కాలనీలలో సౌకర్యాల కోసం రూ.1203 కోట్లు అవసరమని ప్రభుత్వానికి నివేదిక పంపించిన విషయం తెలిసిందేనన్నారు. ప్రస్తుత మంత్రి నిమ్మల ప్రకటన కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఖర్చవుతుందని చెప్పడంతో నిర్వాసితుల సంఖ్యను కుదించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అర్థమవుతోందన్నారు. వచ్చే బడ్జెట్లో 11 గ్రామాలలోని నిర్వాసిత కుటుంబాల మొత్తానికి ఒకే విడతగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు ఇతర నష్టపరిహారాలు చెల్లించాలని సోమయ్య డిమాండ్ చేశారు. 2025 వరద సీజన్ నాటికి ముంపు గ్రామాలలో నివాసం ఉంటున్న 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులందరికీ కటాఫ్ డేట్ పెంచాలని, వారందరికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి అర్హులుగా ప్రకటించాలన్నారు. ఆ విధంగా చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి త్యాగం చేసిన నిర్వాసితులపై ప్రేమ లేనట్లేనన్నారు. ప్రాజెక్టు కోసం, ఈ ప్రాంత అభివద్ధికి నిర్వాసితులు సర్వం త్యాగం చేశారన్నారు. త్యాగం చేసిన వారిని అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నిర్వాసితుల పట్ల ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే నిర్వాసితులకు న్యాయం జరుగుతుందన్నారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లింపు కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శి డికెఎం రఫి, నాయకులు పందీటి రూబెన్, షేక్ నన్నేషా, ఏనుగుల సురేష్‌కుమార్, పొదిలి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేయాలనే

లక్ష్యంతో అధికారులు పనిచేయాలి..

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రైతులకు అన్ని రకాలుగా మేలు చేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. రైతుల రిజిస్ట్రేషన్, యూరియా అమ్మకాలు, ఈ పంట, ఈకేవైసీ మరియు లోన్ల మంజూరుపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో మండలాల వారీ వివరాలపై ఆరా తీశారు. పీఎం కిసాన్‌లో ఉన్నటువంటి డేటా వెబ్ ల్యాండ్ లో వచ్చిన డేటా కచ్చితంగా ఉందా.. లేదా.. సరిచూసుకొని వాటికి ఆమోదం తెలపాలని మండల తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. వీఆర్వో, తహశీల్దార్ లాగిన్‌ను తనిఖీ చేసి వాటిని వెంటనే ఆమోదించాలని మండల రెవెన్యూ అధికారులను వీక్షణ సమావేశం ద్వారా ఆయన ఆదేశించారు.

ఎరువుల కత్రిమ కొరత సష్టించి అదనపు ధరలతో అక్రమ విక్రయాలు చేస్తున్న షాపు యజమానులపై అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. బయట మార్కెట్లో వ్యాపారులు కత్రిమ కొరత సష్టిస్తున్నారనే ఫిర్యాదులపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. 40 కేజీల యూరియా బస్తా ధర రూ.256.50 లను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ ధరకు మించి విక్రయాలు చేస్తే సదరు వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అన్ని మండలాలలో యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేసి నివేదిక తయారు చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పంట రిజిస్ట్రేషన్ విషయంపై ఆరా తీశారు. తక్కువ రిజిస్ట్రేషన్ చేయబడిన సంబంధిత మండల అగ్రికల్చర్ అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా కారణములను ఆయన అడిగి తెలుసుకున్నారు. సిసిఆర్సి కార్డుల మంజూరులో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన ఆదేశించారు. రైతులకు రుణాల మంజూరు విషయంలో ఎంఏఓ లను శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించాలన్నారు. తీసుకున్న లోన్లను తిరిగి చెల్లించే విధంగా, రుణాల వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు లోన్లు మంజూరు విషయంలో బ్యాంకర్లకు భరోసా కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దును ఉపసంహరించుకోవాలి..

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆప్కాస్ రద్దు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నగర కమిటీ డిమాండ్ చేసింది. శనివారం నాడు జరిగిన కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 నెలల్లోనే మున్సిపల్ కార్మికులపై రాజకీయ వేధింపులు పట్ల మండిపడ్డారు. 106 మంది మున్సిపల్ సిబ్బందిని రాజకీయాల పేరుతో పనిలో ఆటంకపరచడం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులు, శాసనసభ్యులను సంప్రదించినప్పటికీ స్పందించకపోవడం విచారకరమన్నారు. తాజాగా ఆప్కాస్ పేరుతో, ఉన్న వ్యవస్థ స్థానంలో ఏజెన్సీలను నియమించి తద్వారా తమకు అనుకూలమైన వ్యక్తులను పనుల్లో నియమించేందుకు వ్యూహం పన్నుతున్నట్లు ఆరోపించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు టి.మహేష్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కోవిడ్ కాలం నుండి పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సమస్యలకు పరిష్కారం చూపడం లేదన్నారు. 60 మంది క్లాప్ డ్రైవర్లను, ఆటోలను సోమవారం నుంచి నిలుపుదల చేస్తున్నారని, వారంతా వీధిన పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని, చెత్త తరలించే హెవీ వాహనాల డ్రైవర్లకు పనిగంటలు తగ్గించాలని, సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. టి.విజయం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ నగర కార్యదర్శి టి.విజయమ్మ, జిల్లా కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు, కె.సామ్రాజ్యం, వై రవి, ఎం బాబు, బి దివ్య, తిరుపతమ్మ, కే రమేష్, వెంకయ్య, సాయి, బి బాబు, మధు, బి సంతోషమ్మ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న నీలా ఉషారాణి రమేష్

కేంద్ర బృందం పరిశీలన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు గ్రామాన్ని శుక్రవారం కేంద్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కేంద్ర బందం సభ్యురాలు వి సల్మాలేకర్, మేనేజింగ్ కోఆర్డినేటర్ సంధ్యారాణి ఆయా శాఖల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గహ నిర్మాణ శాఖకు విడుదల చేస్తున్న ఉపాధి హామీ నిధులతో గహాలు ఎంతమంది నిర్మించి సద్వినియోపరుచుకున్నారు? వారికి బిల్లులు సకాలంలో అందుతున్నాయా.? లేదా.? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీల ఉషారాణి రమేష్ గ్రామంలోని ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివద్ధి కార్యక్రమాలపై కేంద్ర బందానికి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. వెంకటరమణ, ఈపిఆర్‌డి ఊహారాణి, ఏపీఎం శ్రీమన్నారాయణ, ఏపీవో శివపార్వతి, పిఆర్ ఏఈ రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, లోకేష్, భానుచంద్రా పాల్గొన్నారు.

వందేళ్ల వరకు సర్టిఫికెట్లు భద్రపరచాలి

జిజిహెచ్‌లో శిశు ఆధార్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

జనన మరణ ధవీకరణ పత్రాలను 100 ఏళ్ల వరకు భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య ఉప సంచాలకులు ఎం శ్రీనివాసులరెడ్డి జిజిహెచ్ అధికారులను అదేశించారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనిక్ విభాగంలో ఏర్పాటు చేసిన శిశు ఆధార్ కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయానికి జనన ధవీకరణ పత్రాలను తల్లిదండ్రులకు అందజేయాలని సూచించారు. శిశుఆధార్‌తో పాటు అభ ఐడి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనంతరం వైద్య రికార్డుల విభాగాన్ని ఆయన పరిశీలించారు. జనన మరణ ధవీకరణ పత్రాలను 100 ఏళ్ల పాటు భద్రపరచాలని సిఎస్ఆర్ఎం డాక్టర్ మాధవీలతకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ అధికారి ప్రసాదరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

భూముల రీసర్వే వేగవంతం

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే చేపట్టిన గ్రామాల్లో సర్వే పనులు రైతుల సహకారంతో పూర్తి చేయాలని ఆయన చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే బందాలను ఏర్పాటు చేసుకొని సర్వే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో 3,960 ఎకరాల భూములు ఉన్నాయని, వీటన్నిటినీ రీ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. మోటుపల్లి గ్రామానికి చెందిన పల్లపోలు శ్రీనివాసరావు అనే రైతు భూమిలో చేపట్టిన రీసర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే పనులు ఎలా జరుగుతున్నాయనే విషయాల గురించి స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోటుపల్లి గ్రామంలోని ప్రసిద్ధ చారిత్రాత్మక వీరభద్రస్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. చినగంజాం గ్రామంలోని ఉప్పు కొటారు భూములను కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగా ఉప్పు భూముల్లో పనిచేసే రైతు కూలీలతో ఉప్పు తయారీ గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చినగంజాం ఉప్పు భూముల్లో పనిచేసే మహిళ కూలివెళ్ల రాణి తాను కూలి పని చేసుకుంటూ పక్కాగహాన్ని నిర్మించుకున్నానని, ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన అప్పుకి 3 రూపాయల వంతున వడ్డీ కడుతున్నానని తనకు సహాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం నుండి స్త్రీనిధి లేదా ముద్ర లోన్ ఇస్తామని కలెక్టర్ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిన్నగంజాంలోని రామకోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ కనకప్రసాదరావు, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మోటుపల్లిలో భూముల రీ సర్వే పనుల మ్యాపును పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

మాతృభాషను కాపాడుకోవాలి

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సంస్కృతులతో పాటు మాత్రుభాషను కాపాడుకోవాలని పలువురు వక్తలు సూచించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నాడు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో కళా మిత్రమండలి సంస్థ వేడుకలు నిర్వహించారు. సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, సంస్థ గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ రచించిన 'శునక రాగాలు' గ్రంథాన్ని ఆవిష్కరించారు. గౌరవ అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి ఏ కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాల్యం నుంచే విద్యార్థులు మాతృభాషపట్ల పట్టు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవి శంకర్ గ్రూప్ చైర్మన్ కంది రవిశంకర్, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, సాహితీ పోషకులు వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగభైరవ ఆదినారాయణ ,నరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ మాట్లాడారు.



జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం